జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
గురువారం.19, సెప్టెంబర్ 2024 3 పేజీలు

## టేస్టీ తెలంగాణ ట్రీట్స్ నిజామాబాద్ వంటల పోటీలు




3లో..

## సంక్షేమ వసతి గృహాల పనితీరు
# మెరుగుపడాలి




3లో..

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- హాస్టళ్ల నిర్వహణ తీరుపై సంక్షేమ అధికారులతో సమీక్ష
- నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో : సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల పనితీరు మెరుగుపడేలా సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు హితవు పలికారు. విద్యా వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్ రూరల్,ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 18 : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల ఉన్నత పాఠశాలను బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. బుధవారం కళాశాలలో చేపట్టాల్సిన మౌలిక వసతులపై కళాశాల ప్రిన్సిపల్ నికత్ కౌసర్ తో చర్చించారు.వంటగది నిర్మాణం అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు.మౌలిక వసతులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.



2లో..

# తలకు గాయమైన విద్యార్థి పట్ల విద్యాశాఖ అధికారుల నిర్లక్షమేల

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 18 :**
బోధన్ పట్టణ శివారులో గల ప్రజ్ఞ ఉన్నత పాటశాల లో 4 వ తరగతి చదువుతున్న శివసాయి అనే విద్యార్థిని ఈ నెల 13 వ తేదీన ఉపాధ్యాయురాలు కొట్టడంతో తలకు బలమైన గాయం ఏర్పడింది. గాయమైన విషయం పాఠశాల యాజమాన్యం విద్యార్థి తల్లీ,దండ్రులకు సమాచారం అందించలేదు.నాలుగు రోజుల అనంతరం విద్యార్థి తల్లీ,దండ్రులకు ఇతరుల ద్వారా విషయం తెలిసింది.విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు విద్యార్థిని ని ఇంటికి తీసుకెళ్ళి చికిత్స చేయించారు.ఈ విషయం బయటకు పొక్కడంతో విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యంను వివరణ కోరగా విద్యార్థికి గాయమైన విషయంలో విద్యార్థిని కొట్టిన టీచర్ ను సస్పెండ్ చేసినట్లు వివరణలో తెలిపారు.వివరణ తీసుకున్న విద్యాశాఖ అధికారులు యాజమాన్యంకు నోటీసుతో సరిపెట్టింది.ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి, నిమ్మకు నిరెత్తనట్లుగా నిర్లక్ష వైఖరి వ్యవహరించడం పట్ల కొందరికి పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.గతంతో కూడ ఇదే పాఠశాలలో విద్యార్థికి



గాయలైనప్పటికి అట్టి విషయాన్ని బయటకు పొక్కకుండా యాజమాన్యం జాగ్రత్తలు వహించిందని పలువురు ఆరోపిస్తున్నారు.బోధన్ విద్యాశాఖ అధికారుల తీరు మారేనా అని పలువురు ప్రశ్నించుకుంటున్నారు.

# శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి





## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్ రూరల్,ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 18 :**
ప్రభుత్వం న్యాయ సంస్థ ద్వారా అందిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో ఏర్పాటుచేసిన శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన వారికి కుట్టుమిషన్లు, భవన కార్మికులకు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భవన కార్మికుల కుటుంబాలకు అందిస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుర్తింపు కార్డులు కలిగిన కుటుంబాలకు అందిస్తున్న సేవలను వివరించారు. కొత్త కొత్త మెలకువలు నేర్చుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. డ్వాక్రా మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర మానాల మోహన్ రెడ్డి, పిసిసి డెలిగేట్స్ గంగా శంకర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాషా మొయినుద్దీన్,అంకు దామోదర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,న్యాక్ సంస్థ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





**బోధన్ రూరల్,ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 18 :** బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల ఉన్నత పాఠశాలను బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. బుధవారం కళాశాలలో చేపట్టాల్సిన మౌలిక వసతులపై కళాశాల ప్రిన్సిపల్ నికత్ కౌసర్ తో చర్చించారు.వంటగది నిర్మాణం అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు.మౌలిక వసతులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.వంటగది నిర్మాణానికి అవసరమైన షెడ్డును వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పద్మావతి శరత్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మానాల మోహన్ రెడ్డి, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్,కమిషనర్ వెంకట్ నారాయణ, తాసిల్దార్ విటల్, పాఠశాల,కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 30న చలో హైదరాబాద్‌ను

# జయప్రదం చేయాలి

### ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణజి

**గోదావరిఖని , సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**
అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల సెప్టెంబర్ 30న తలపెట్టిన చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ విజ్ఞప్తి చేశారు.బుధవారం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. పౌరుల స్వేచ్ఛకు ప్రశ్నించే గొంతుకలు,సంస్థలను ,ఉద్యమాలను అణిచివేసే మూడు చట్టాలను సవరించాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లకు నెలకు రూ.26 వేలు చట్టబద్ధ హక్కులను అమలు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోల ను విడుదల చేయాలని, బీడీ కార్మికులకు కనీస వేతనం జీవోను ఫైనల్ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పథకం కింద హామీ ఇచ్చిన నెలకు 4వేల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 30న ధర్నా పురస్కరించుకొని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ప్రదర్శనగా వెళ్లి ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలని కృష్ణ పిలుపునిచ్చారు.అనంతరం ధర్నా వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, సహాయ కార్యదర్శి కోండ్ర మొగిలి జనార్ధన్, సదానందం, రాయలింగ్ పాల్గొన్నారు.






## నేడే బోధన్‌లో బోధన్ న్యూరో అండ్ మెటర్నటి హాస్పిటల్ ప్రారంభం

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 18 :**
బోధన్ పట్టణంలోని సరస్వతి నగర్ లో నేడు బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా మొట్ట మొదటి సారిగా బోధన్ న్యూరో అండ్ మెటర్నటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం కానుంది.ఇట్టి ప్రారంభానికి పట్టణ పుర ప్రముఖులు, నాయకులు, పాల్గొనాలని మేనేజ్మెంట్ వారు కోరారు.

## సరస్వతి నగర్ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన అంగోలి నరేందర్

**ఆర్మూర్ సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):** ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో సరస్వతి నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడుగా అంగోలి నరేందర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఉపాధ్యక్షుడిగా అంగనపల్లి నరసయ్య ప్రధాన కార్యదర్శిగా గంగాదాస్ కోశాధికారిగా రాజ్వీర్ జాయింట్ సెక్రెటరీగా తాటిపాముల గంగాధర్, నరేంద్ర స్వామి, బ్రహ్మయ్య, సలహాదారులుగాచుక్కారావ్, లక్ష్మీనారాయణ, గడ్డి గంగాధర్, శ్రీధర్, ప్రభాకర్తదితరులను ఎన్నుకున్నారు,. అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ సరస్వతి నగర్ అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేస్తానని, కాలనీ అభివృద్ధి కొరకునిరంతరం పటుపోతామని సందర్భంగా తెలిపారు.







# సంక్షేమ వసతి గృహాల పనితీరు మెరుగుపడాలి





### ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హాస్టళ్ల నిర్వహణ తీరుపై సంక్షేమ అధికారులతో సమీక్ష నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :**

సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల పనితీరు మెరుగుపడేలా సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు హితవు పలికారు. విద్యా వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణ తీరుతెన్నులపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. హాస్టళ్లలో నెలకొని ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని, గడిచిన మూడు సంవత్సరాల నుండి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణత గురించి ఒక్కో హాస్టల్ వారీగా వివరాలు ఆరా తీశారు. ఇటీవలే జిల్లా ఉన్నతాధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు తదితరులు హాస్టళ్లను తనిఖీ చేసిన సందర్భంగా గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ, వాటిని చక్కదిద్దుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాల్సిన గురుతర బాధ్యత సంక్షేమ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకునేలా విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలన్నారు. కేవలం సగటు ఉత్తీర్ణతతోనే సరిపెట్టుకోకుండా, ప్రతి విద్యార్థి మెరిట్ సాధించేలా చొరవ చూపాలని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండే చక్కటి ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఉపయోగకరంగా, సౌకర్యవంతంగా ఉండే బ్రాండెడ్ వస్తువులనే వినియోగించాలన్నారు. ప్రతి వసతి గృహంలో సరిపడా తాగునీరు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్ లు అందుబాటులో ఉండాలని, టాయిలెట్స్, వాష్ ఏరియా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా మౌలిక సదుపాయాల కొరత నెలకొని ఉంటే, ప్రభుత్వ పరంగా సౌకర్యాల కల్పనకు తాము చొరవ చూపుతామని, విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన బోధన అందేలా సంక్షేమ అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రైవేట్ బడులతో పోలిస్తే ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేసే అధ్యాపకులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు ఎక్కువ ప్రతిభ కలిగి ఉంటారని, తదనుగుణంగా విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దేందుకు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పిల్లలకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యా బోధన, సరైన వసతి సదుపాయాలు అందుబాటులో ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. తనతో పాటు జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఎక్కడైనా నిర్వహణపరంగా లోపాలు వెల్లడైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది సైతం తలెత్తకుండా సమర్థవంతంగా వసతి గృహాలను నిర్వహించాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థులకు అందించే భోజనం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యమైన సరుకులు, కూరగాయలను వినియోగించాలని హితవు పలికారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలతో ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యాధికారిని సంప్రదించి చికిత్స చేయించాలని, పై అధికారులకు సమాచారం తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి హాస్టల్ లో ఎల్లవేళలా అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ జరపాలని, రాత్రి వేళల్లోనూ తప్పనిసరిగా హాస్టల్ లోనే ఉండాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కళాశాలల పనితీరును క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, ఈ సందర్భంగా ఎక్కడైనా లోటుపాట్లు జరిగినట్లు తేలితే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంస్థల ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, సంక్షేమ శాఖల అధికారులు, ఆర్.సీ.ఓలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



# మేధారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### వెదురుపై ఆధారపడి వెదురుచే పనిముట్లు తయారుచేసి అమ్మి జివనం సాగించే మెదరులను ప్రభుత్వం గుర్తించాలన్నారు

### సెప్టెంబర్ 18 ప్రపంచ వెదురు దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్




**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :**

సెప్టెంబర్ 18 ప్రపంచ వెదురు దినోత్సవాన్ని జిల్లా మరియు పట్టణ మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో వినాయకనగర్ లో గల అమరవీరుల విగ్రహాల పార్కు నందు ఘనంగా జరుపుకున్న మేదరి సంఘం సభ్యులు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ మాట్లాడుతూ మెదరులు అన్ని విధాలుగా వెనకబడి వున్నారని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకుంటు,వెదురుపై ఆధారపడి వెదురుచే పనిముట్లు తయారుచేసి అమ్మి జివనం సాగించే మెదరులకు ఈనాడు మెటల్, ప్లాస్టిక్ వస్తువులు మార్కెట్ లోకి రావటంతో తయారుచేసిన పనిముట్లకు గిరాకీ లేక బతుకు భారమై తమ కుటుంబాలను పోషించు కోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు . ప్రభుత్వం మెదరులను ఆదుకోవాలని న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు...మెదరులను ఎస్టి జాబితాలో చేర్చుటకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిపారసు చేయాలి. రెండవది జిల్లాలో ప్రభుత్వ లేదా అటవీ భూములలో 100 ఎకరాలలో వెదురు పెంచాలని. అట్టి వెదురుపై మేదరి సంఘాలకు పూర్తి అధికారం ఇవ్వాలన్నారు..మేదరి యువతకు వెదురు పని ముట్ల, అలంకరణ వస్తువుల తయారీలో శిక్షణ ఇవ్వాలనీ , వంద శాతం సబ్సిడీ రుణాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు...ఈశాన్య రాష్ట్రాలలో మాదిరిగా వెదురు ప్లైవుడ్, వెదురు కలప మరియు వెదురు ఫర్నిచర్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలనీ , అందులో మేదరులకు స్థానం కల్పించాలన్నారు. ఐదవది5. ఇల్లు లేని నిరుపేద మేదరులకు ఇల్లు నిర్మించి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు లేదా స్థలం ఉండి కట్టుకోలేని స్థితిలో ఉన్న మేదర్లకు ఆర్థిక సహాయం అందించాలన్నారు.. .సెప్టెంబర్ 18 ప్రపంచ వెదురు దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్ నీడ కోశాద్రి, కార్యదర్శి గంగాధర్, బాబురావు, యామ నరసయ్య, ఐ.నరేష్, జె సుదర్శన్, జి గంగాధర్, పి నారాయణ, ఏగొండస్వామి, పి. తిరుమల, రమేష్ మరియు బీసీ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, బసవ, జిల్లాలోని మేదరులు మహిళలు పాల్గొన్నారు.

# టేస్టీ తెలంగాణ ట్రీట్స్ నిజామాబాద్ వంటల పోటీలు

### 18–32 ఏళ్ల యువతులకు సువర్ణావకాశం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :** టేస్టీ తెలంగాణ ట్రీట్స్ నిజామాబాద్ వంటల పోటీలు నిర్వహించనున్నామని, జిల్లా లోని మహిళలను,యువతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంలో ఏర్పాటు చేశామని ఇన్ఫినిటీ కళాశాల హెూటల్ మేనేజ్మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ రత్నాకర్ పేడూరి అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఫ్యాషన్ డిజైనింగ్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ మాధురి, అక్షర లతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ పేడూరి మాట్లాడుతూ.. 18 నుంచి 32 సంవత్సరాల యువతులకు వంటల పోటీలు తెలంగాణ ఛెఫ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టేస్టీ తెలంగాణ ట్రీట్స్ నిజామాబాద్ – 2024 వంటల పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లాలోని ఫుడ్ ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు వంటలు చేసి పేరు సంపాదించాలని, వంటలు చేసి మెప్పించాలని సమయం కోసం వేచి చూస్తున్న వారి కోసమే ఈ కార్యక్రమం అని అన్నారు. పోటీలో పాల్గొనే వారికి ఉచిత ఎంట్రీ ఉంటుందని, వారు చేసే వంటకాల సామగ్రి తెచ్చుకోవాలని అన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించనున్నామని వారిని హైదారబాద్ లో జరిగే ఫైనల్ పోటీలకు పంపనున్నామని, సెలబ్రెటీ చెఫ్స్ గా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బెస్ట్ ఛెఫ్స్ హాజరుకానున్నారని అన్నారు. ఇతర వివరాలకు నేరుగా ఇన్ఫినిటీ హెూటల్ మేనేజ్ మెంట్ కళాశాలలో గాని 81061 82233 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు. మాట్లాడుతున్న మేనేజింగ్ డైరెక్టర్ రత్నాకర్.




# ఖని అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**గోదావరిఖని , సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

రామగుండం కార్పొరేషన్ లో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 46వ డివిజన్ కాకతీయ నగర్ 4 అంగన్వాడి కేంద్రాలలో అన్న ప్రాసన ,అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాకతీయ నగర్ 1,2,5 ఎన్టీఆర్ నగర్–2 కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి సీడీపీఓ అలేఖ్య,కార్పొరేటర్ పాతిపెల్లి లక్ష్మి హాజరై చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ శెరిన్, మమత, అంగన్వాడి టీచర్స్ ఆర్ శారద, బీ.శ్రీలత, కే.పద్మ, బి.సత్యలక్ష్మి, అంగన్వాడి హెల్పర్స్ పాల్గొన్నారు.